కొనసాగుతున్న పీజీ పరీక్షలు

డిచ్‌పల్లి, జనవరి 25 : టీయూ పరిధిలో పీజీ 3, 5, 7, 9వ సెమిస్టర్ పరీక్షలు రెండో రోజు గురువారం కొనసాగాయి. యూనివర్సిటీ కాలేజీ, లా కాలేజీ, దక్షిణ ప్రాంగణం, గిరిరాజ్ డిగ్రీ కళాశాల, ఆర్మూర్, కామారెడ్డి, బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రాల్లో పరీక్షలు కొనసాగుతున్నాయి. పరీక్ష కేంద్రాలను అకడమిక్ ఆడిట్‌సెల్ డైరెక్టర్ గంటా చంద్రశేఖర్ పరిశీలించారు. ఉదయం నిర్వహించిన పరీక్షలకు 1,709 అభ్యర్థులకు 1,613 మంది, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలకు 181 మందికి 180 హాజరయ్యారని ఆయన తెలిపారు.

పిట్ల కృష్ణ మహరాజ్‌కు ఘనస్వాగతం

పిట్లకృష్ణ మహరాజ్‌కు స్వాగతం పలుకుతున్న భక్తులు

సారంగాపూర్, జనవరి 25 : అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరై మల్లారంలోని లింగేశ్వర గుట్ట ఆశ్రమానికి చేరుకున్న పిట్ల కృష్ణ మహరాజ్‌కు భక్తులు గురువారం ఘన స్వాగతం పలికారు. మహరాజ్‌కు భక్తులు పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అంతకుముందు పిట్ల కృష్ణ మహరాజ్ బోర్గాం శివారులోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో పూజలు చేశారు.

విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

వినాయక్‌నగర్, జనవరి 25 : నగరంలోని సిటీ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనం, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తను వివరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ కార్యదర్శి సస్పెన్షన్

వర్ని, జనవరి 25 : వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌ను ఆ శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీకి చెందిన ప్యాడీ డ్రయర్లకు చెందిన మోటర్లు మాయమైనప్పటికీ స్పందించకపోవడం, విధుల్లో నిర్లక్ష్యం వహించడంపై స్థానిక నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి గంగు ఉత్తర్వులు జారీ చేశారు.

అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

సారంగాపూర్, జనవరి 25 : రూరల్ మండలంలోని కొత్తపేటలో 20 మంది మహిళలకు అక్షయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి నిర్వాహకులు సర్టిఫికెట్లను గురువారం ప్రదానం చేశారు. కార్యక్రమంలో అక్షయ్ సంస్థ ఎండీ భూపాల్, సర్పంచ్ లావణ్యా ప్రవీణ్‌గౌడ్, శిక్షకులు శిరీష, సమీరా, అమీర్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

బోధన్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో రాజాగౌడ్, ఏసీపీ కిరణ్‌కుమార్

ఓటు హక్కు ప్రాధాన్యతపై విస్తృత అవగాహన

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై అధికారులు అవగాహన కల్పించారు. 18 ఏండ్లు నిండిన యువత ఓటరుగా పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. అర్హులందరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధు ఆధ్వర్యంలో ర్యాలీలు తీసి, ప్రతిజ్ఞ చేశారు.

ఖిల్లా డిచ్‌పల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కమ్మర్‌పల్లిలో ..

ధర్పల్లిలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

ఆర్మూర్ పట్టణంలో..

నందిపేట్ జడ్పీహెచ్‌ఎస్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



నవీపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉద్యోగులు

బాల్కొండలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

మోస్రాలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

వర్నిలో..

కోటగిరిలో..

జక్రాన్‌పల్లిలో..

రుద్రూర్‌లో..

మూగజీవాలపై జాలి, కరుణ కలిగి ఉండాలి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కంఠేశ్వర్, జనవరి 25 : మూగజీవాలపై జాలి, కరుణ కలిగి ఉండాలని, జంతు సంక్షేమంపై అవగాహన అవసరమని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. ఈనెల 14 నుంచి 30వ వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను కలెక్టరేట్‌లో కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. విద్యాశాఖ సహకారంతో పాఠశాల విద్యార్థులకు జంతు సంక్షేమంపై వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జగన్నాథాచారి తెలిపారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు బాల్కొండ ఎమ్మెల్యే పర్యటన

వేల్పూర్, జనవరి 25: బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు కమ్మర్‌పల్లిలో రాష్ట్రస్థాయి షటిల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తారు.

పాఠశాల పనుల పరిశీలన

మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వీడీసీ సభ్యులు

మాక్లూర్, జనవరి 25: మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాల పనులను అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా గురువారం పరిశీలించారు. జూన్ నెలాఖరు వరకు పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మాక్లూర్ వీడీసీ అధ్యక్షుడు కమ్మరి నరేందర్ ఆధ్వర్యంలో సభ్యులు ఆయనను సన్మానించారు.

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

డిచ్‌పల్లి, జనవరి 25 : మండలంలోని ధర్మారం(బీ) తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన విద్యార్థిని మహిత జాతీయ బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం కోర్బా జిల్లాలో ఈనెల 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు నిర్వహించే 67వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 బేస్‌బాల్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. మహితను స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ నీరజారెడ్డి, పీఈటీ జ్యోత్స్న, దమయంతి, హౌస్ టీచర్స్ గురువారం అభినందించారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ

కంఠేశ్వర్, జనవరి 25 : హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో ఈ నెల 24 వ తేదీన నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లాకు చెందిన సబ్ జూనియర్ క్రీడాకారులు సత్తాచాటారు. గోపీకృష్ణ గోల్డ్‌మెడల్ సాధించి జాతీయస్థాయి తైక్వాండోకు ఎంపిక కాగా.. సహస్ర రాథోడ్ సిల్వర్ మెడల్, భవ్య, చంద్ర ఆదిత్య, మోక్షిత్ బ్రాంజ్ మెడల్ సాధించారని జేసీఐ ప్రెసిడెంట్, నిజామాబాద్ తైక్వాండో కార్యదర్శి మనోజ్ కుమార్ తెలిపారు. క్రీడాకారులను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అభినందించారు.

కలెక్టరేట్ ఎదుట ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల ధర్నా

ఖిలీల్‌వాడి, జనవరి 25 : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు, ఆటోవర్కర్ యూనియన్ నాయకులు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏవోకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జల్లా ఉపాధ్యక్షుడు రమేశ్‌బాబు, ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కటారి రాములు మాట్లాడారు... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన కారణంగా నష్టపోతున్న కార్మికులకు జీవనభృతి అందజేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వరద కాలువలో పడి ఒకరి గల్లంతు

బాల్కొండ, జనవరి 25 : బోదేపల్లికి చెందిన గడ్డం సాయన్న గురువారం వరదకాలువలో పడి గల్లంతయ్యాడు. ఎస్సై గోపి కథనం మేరకు.. గ్రామశివారులోని వరద కాలువలో ఓ రైతుకు చెందిన కరెంట్ మోటరు వైర్లు తెగిపోయాయి. మోటరుకు వైర్లు బిగించేందుకు ఎల్క్ట్రిషియన్‌తో కలిసి సాయన్న వరద కాలువ వద్దకు వెళ్లాడు. మోటరు వైర్లను నీటిలో నుంచి పైకి తెచ్చేందుకు సాయన్న కాలువలో దిగాడు. ప్రమాదవశాత్తు కాలువలో వరద ఉధృతికి కొట్టుకుపోయాడు. మృతుడి భార్య లింగుబాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

కోటగిరి, జనవరి 25 : ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పొతంగల్ పీహెచ్‌సీ ఆరోగ్య విస్తీర్ణ అధికారి గోవర్ధన్ అన్నారు. పొతంగల్ మండలం హంగర్గా ఆబాదిలో అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సాయికుమారి, ఫార్మాసిస్ట్ ప్రియాంక, ఏఎన్ఎంలు విజయ, సుభాషిని పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

వర్ని, జనవరి 25 : కోటయ్యక్యాంపులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురువారం విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఐషన్, ఫార్మాసిస్ట్ సుమలత పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్తును ఇంకెప్పుడు ఇస్తారు?

మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను ప్రశ్నించిన సభ్యులు

సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

సారంగాపూర్, జనవరి 25 : గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడిస్తుందో స్పష్టం చేయాలని వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, ఎంపీటీసీ అంకల గంగాధర్, సర్పంచ్ అనూష ట్రాన్స్‌కో అధికారులను ప్రశ్నించారు. నిజామాబాద్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బానోత్ అనూషా ప్రేమ్‌దాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఉచిత విద్యుత్ అందజేయాలన్నారు. వ్యవసాయ శాఖ ప్రగతి నివేదికను ఏవో హీరాజాదవ్ చదువుతుండగా.. ఎంపీపీ అనూష రైతుబంధు పథకం ద్వారా పంట పెట్టుబడి సాయం సగం మందికి మాత్రమే అందిందని, మిగిలిన వారికి ఎప్పుడు అందిస్తారో తెలుపాలని అన్నారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీటీసీలు, సర్పంచులు కోరారు. అధికారులు తమ శాఖల అభివృద్ధి పనుల పురోగతిని చదివి వినిపించారు. ఈ నెలాఖరు నాటికి పదవీ కాలం ముగియనున్నందున సర్పంచులందనీ మండల పరిషత్ తరపున ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

మాక్లూర్, జనవరి 25: 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఇటీవల నిర్వహించిన నియోజకవర్గస్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో జడ్పీహెచ్‌ఎస్ మాక్లూర్ విద్యార్థినులు జె.హర్షిత, జి.ఆకాంక్ష ప్రథమ స్థానాన్ని సాధించారు. వారికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు గరువారం జిల్లా కేంద్రంలో సర్టిఫికెట్లు బహూకరించారు.

మాక్లూర్ విద్యార్థినికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ హన్మంతు

చందూర్ విద్యార్థుల ప్రతిభ

చందూర్, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయిలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. చందూర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జి తారకేశ్వరి వ్యాసరచన, ఎస్.కీర్తన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు చేతుల మీదుగా విద్యార్థులు గురువారం జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందజేశారు.

పాన్‌షాపులో 550 గ్రాముల గంజాయి లభ్యం

వినాయక్‌నగర్, జనవరి 25 : నగరలోని గుర్బాబాది ప్రాంతంలో ఉన్న ఓ పాన్ షాపులో గంజాయి విక్రయిస్తున్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సీఐ విలాస్ ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. కోరి కమల్ షింఘ్ పాన్ షాపులో తనిఖీ చేయగా.. 550 గ్రాముల ఎండు గంజాయి లభించిందని వెల్లడించారు. నిందితుడిని అరెస్టు చేసి, తదుపరి చర్యల నిమిత్తం నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. దాడులు నిర్వహించిన వారిలో ఎస్సై గంగాధర్‌తో పాటు సిబ్బంది సలీం, సాగర్ రావు, గోపి, కార్తీక్, కిరణ్‌కుమార్, నీలి రాజు తదితరులు పాల్గొన్నారు.

గిఫ్ట్‌ల ఆశ చూపి బంగారం చోరీ

వినాయక్‌నగర్, జనవరి 25 : ఓ మహిళకు బర్త్‌డే గిఫ్ట్‌ల ఆశ చూపి బంగారం చోరీ చేసిన ఘటన గురువారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. నగరంలోని కంఠేశ్వర్‌కు చెందిన చంద్రమ్మ తన భర్త భూమయ్యతో కలిసి తేనె సాయిబాబా ఆలయానికి వెళ్లింది. ఆమె భర్త పని నిమిత్తం వెళ్లగా.. సదరు మహిళ ఒంటరిగా నడుచుకుంటూ ఇంటికి బయల్దేరింది. సీఎస్ఐ చర్చి వద్దకు రాగానే ఓ వృద్ధుడితోపాటు సుమారు 20 ఏండ్ల యువతి మహిళ వద్దకు వచ్చి.. చర్చి మైదానంలో బర్త్‌డే పార్టీ ఉన్నదని, అక్కడికి వస్తే గిఫ్ట్‌లు ఇస్తారని ఆశచూపారు. ఒంటిపై బంగారం ఉన్నట్లు తెలిస్తే గిఫ్ట్‌లు ఇవ్వరని ఆమెను నమ్మించారు. ఒంటిపై ఉన్న వాటిని దాచుకోవాలని సూచించారు. ఆమె మెడలో ఉన్న ఐదు గ్రాముల బంగారు గుండ్లతో పాటు కాళ్లకు ఉన్న పది తులాల వెండి పట్టగొలుసులు, సంచిలో ఉన్న రూ.500 రూపాయల ఆమె ఒక సంచిలో పెట్టుకున్నది. మేము చర్చిలోకి వెళ్లి వస్తామని నమ్మించిన ఆ ఇద్దరు అక్కడి నుంచి పరారయ్యారు. వారు తిరిగి రాకపోవడంతో ఆమె తన బంగారు గుండ్లు గొలుసులు, పెట్టిన సంచి చోరీ చేసి, పరారైనట్లు తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఘటనాస్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

విద్యార్థినికి కీర్తి ఆర్ట్స్ అకాడమీ పురస్కారం

శివాణిని అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

కమ్మర్‌పల్లి, జనవరి 25: మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థిని వుట్నూర్ శివానీకి కీర్తి ఆర్ట్స్ అకాడమీ వారు నటరాజ శివ నాట్య పురస్కారం -2024 అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 23న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్చరల్ అండ్ ఈవెంట్స్ కార్యక్రమాల సందర్భంగా శివానీ ఈ పురస్కారం అందుకున్నది. శివానీని గురువారం కమ్మర్‌పల్లి జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం సాయన్న, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇగ్నైట్ ఇండియా టీయూ కో-ఆర్డినేటర్‌గా రవీందర్‌రెడ్డి

డిచ్‌పల్లి, జనవరి 25 : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆధ్వర్యంలో ఇగ్నైటింగ్ ఇండియా - 2047 విజన్ ఆఫ్ ది డెవలప్‌మెంట్ పేరుతో ఫిబ్రవరిలో విశ్వవిద్యాలయాలు, కళాశాలలు యువ మంథన్ ఎక్స్‌పర్మెంటల్ లెర్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి టీయూ కో-ఆర్డినేటర్‌గా ఆచార్య కె. రవీందర్‌రెడ్డిని నియమిస్తూ యూజీసీ సెక్రటరీ దీపాళి జైస్వాల్ నియామక ఉత్తర్వులను గురువారం అందజేశారు. యూజీ, పీజీ విద్యార్థులకు యువ మంథన్ మోడల్ యునైటెడ్ నేషన్ పేరుతో గ్లోబల్ డిప్లమసీ, స్కిల్ డెవలప్‌మెంట్, భారత ప్రజాస్వామ్య భవిష్యత్తు అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రవీందర్‌రెడ్డికి రిజిస్ట్రార్ యాదగిరి, సీనియర్ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

అమ్రూద్ పాఠశాలకు విరాళాలు

మాక్లూర్, జనవరి 25: 75వ రిపబ్లిక్ డేను పురస్కరించుకుని అమ్రూద్ జడ్పీహెచ్ ఎస్‌కు ఎన్ఆర్ఐ ఉదయ్ భాస్కర్ రూ.50వేలు విరాళం అందజేశారు. ఈ నగదును స్కూల్ అసిస్టెంట్ పవన్‌కుమార్‌కు గురువారం పాఠశాలలో అందజేశారు. విద్యార్థుల మరుగుదొడ్ల మరమ్మతులకు వీటిని వినియోగించాలని దాత సూచించారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు రాజేశ్వర్, వినయ్‌సాగర్ పాఠశాలకు బ్లూటూత్ స్పీకర్‌ను విరాళంగా ఇచ్చారు. ఎస్సెస్సీ 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బీరువాను అందజేశారు. పాఠశాలకు విరాళాలు అందజేసిన దాతలకు హెచ్ఎం సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

కూనేపల్లి జీపీ పాలకవర్గాన్ని గ్రామ కార్యదర్శి పి.కృష్ణ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. సర్పంచ్ రోడ్డ విజయాలింగం, ఉపసర్పంచ్ మల్లేశ్, వార్డు సభ్యులను మాజీ ఎంపీటీసీ నీరడి సాయిలు, లక్ష్మణ్, దేవీదాస్ శాలువాతో సన్మానించారు.

- రెంజల్, జనవరి 25

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **PEDAGONDA ANVESH** S/o. **PEDAGONDA POSHETTY** (Old Name) R/o.H.No.1-89/1, Vill:Deekampally, Mdl: Makloor, Nizamabad (Dist), T.S. Now Changed my new name as **PEDDAGONDA ANVESH** (New Name)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇంకా మొదలు కాలేదు

●ఎంపీ ధర్మపురి అర్వింద్

వినాయక్‌నగర్, జనవరి 25 : కాంగ్రెస్ పార్టీ స్వల్ప మెజార్టీతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పటికీ వారు చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ మొదలు కాలేదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన దినేశ్ కులాచారి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని అని చెప్పిన కాంగ్రెస్.. బస్సుల సంఖ్యను పెంచలేదని, ఉన్న బస్సుల్లోనే మహిళలు ప్రయాణిస్తున్నారని అన్నారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ ఇప్పటివరకు పత్తాలేదని అన్నారు. ఉచిత కరెంట్ ఇంకా అమలుచేయలేదని, కానీ కరెంట్ కటింగ్ మాత్రం ప్రారంభమైందని.. కరెంటు పోతుందంటే అది కాంగ్రెస్ పార్టీ పని అని గ్రహించాలని ఎద్దేవా చేశారు. రూ. 500కు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పారని, కానీ కర్ణాటకలో చిన్న గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం రూ. 200 కోట్లతో పసుపు పరిశోధన కేంద్రం, విత్తనాల ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు.

అర్సపల్లిలో రూ.137.5 కోట్లతో ఆర్వోబీ పనులు ప్రారంభం

నగరంలోని అర్సపల్లిలో రూ. 137.5 కోట్లతో నూతనంగా నిర్మించే రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణ పనులకు ఎంపీ అర్వింద్.. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ లావణ్యానవీన్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రవంతిరెడ్డి, కార్పొరేటర్లు న్యాలం రాజు, సుక్క మధు, ఎర్రం సుధీర్, సుంకరి నారాయణ, పంచరెడ్డి ప్రవళికా శ్రీధర్, మండల అధ్యక్షుడు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మోర్తాడ్, జనవరి25: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాలెం, తిమ్మాపూర్ గ్రామాల్లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర సభల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచులు గడ్డం చిన్నారెడ్డి, సంతోష్, ఎంపీటీసీలు అస్మా అజారుద్దీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ యూత్ ఖోఖో గేమ్స్ టెక్నికల్ అఫిషియల్‌గా పీఈటీ సౌజన్య

శక్కర్‌నగర్, జనవరి 25: నేషనల్ యూత్ ఖోఖో గేమ్స్ టెక్నికల్ అఫిషియల్‌గా బోధన్ పట్టణంలోని బీటీనగర్ ఉన్నత పాఠశాల పీఈటీ సౌజన్య ఎంపికయ్యారు. ఈనెల 26వ తేదీ నుంచి తమిళనాడులోని మధురైలో నిర్వహించనున్న క్రీడలకు ఆమెను టెక్నికల్ అఫిషియల్‌గా ఎంపిక చేశారు. ఆమె గురువారం మధురైకి బయల్దేరారు.

సంక్షిప్తంగా..

- బాల్కొండ, జనవరి 25 : మూడు నెలల క్రితం బాల్కొండకు చెందిన రెంబతి రక్షిత్ మొబైల్ ఫోన్ పోవంతో సీఈఐఆర్ సిస్టం ద్వారా ట్రేస్ చేసి గురువారం బాధితునికి అందించినట్లు ఏఎస్సై శంకర్ తెలిపారు.
- భీమ్‌గల్, జనవరి 25: భీమ్‌గల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నగపురి శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నిర్మల్ జిల్లా డీసీఆర్‌బీ నుంచి బదిలీపై వచ్చారు.
- బోధన్ రూరల్, జనవరి 25: సాలూర మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం క్రిఖ్‌కో కం, లయన్స్ కంటి దవాఖాన బోధన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు సతీశ్ కంటి పరీక్షలు నిర్వహించారు. లయన్స్ కంటి దవాఖాన ప్రతినిధి బసవేశ్వర్‌రావు, సొసైటీ చైర్మన్ అల్లే జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.
- బోధన్ రూరల్ , జనవరి 25: బోధన్ మండలంలోని కల్దుర్కి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. సర్పంచ్ నానాపటేల్, హెచ్ఎం నాగయ్య, బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.
- రెంజల్, జనవరి 25: కందకుర్తి గ్రామంలో సంగారే సురేశ్ తన ఇంట్లో విక్రయిస్తున్న దేశీదారు మద్యం బాటిళ్లను గురువారం పట్టుకున్నట్లు బోధన్ ఎక్సైజ్ సీఐ రూప్ సింగ్ తెలిపారు. 180 ఎం.ఎల్ బాటిళ్లు 24 స్వాధీన పర